కర్నూలు | నంద్యాల
వార్త
8 డిసెంబర్ 2025 సోమవారం పేజీలు 4

## భక్తుల సందడితో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు07, ప్రబాతవార్త :**
శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో నిండుకున్నాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఆలయ గంగధర మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యాలో కార్తిక దీపాలను వెలిగించారు. ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం అలస్యంగా సాగుతుంది. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

## కుళ్లిన కోడి గుడ్లు పంపిణీ ..!

**: ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాలింతలు గర్భవతులు ..**
**: మరోసారి గుడ్లు పంపిణీ చేస్తాం**

**పెద్దకడబూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పెద్దకడబూరు లో అంగ న్వాడి సెంటర్ 4 లో బాలింతలు గర్భవతులకు చెడిపోయి కుళ్ళిపోయిన కోడిగుడ్లు పంపిణీ చేశారని వీటిని ఎలా తినాలని ఐదవ వార్డుకు చెందిన మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అంగ న్వాడి కార్యకర్తలను ప్రశ్నిస్తున్నారు ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పౌష్టికాహారం కోసం ఇచ్చే కోడిగుడ్లు తింటే అనారోగ్య పాలవుతున్నామని వాపోయారు ప్రభుత్వం అందించే కోడిగుడ్లను అంగన్వాడి కార్యకర్త ఎప్పటికప్పుడు పంపిణీ చేయకుండా నెలల తరబడి సెంటర్లో పెట్టుకొని ఇష్టం వచ్చినప్పుడు కోడిగుడ్లు పంపిణీ చేయడం వల్లే గుడ్లు కుళ్ళిపోయి చెడిపోతున్నాయని మహిళలు ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు ప్రభుత్వము నుండి వచ్చే పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు చెడిపోయిన గుడ్లు పంపిన పై స్పందించిన అంగన్వాడి సెంటర్ కార్యకర్త ఆదిలక్ష్మి అన్ని సెంటర్లకు వచ్చిన గుడ్లే మా సెంటర్ కి కూడా వచ్చామని గుడ్లు పంపిణీలో ఏమి జరిగిందో ఏమో తెలియదని చెడిపోయిన గుడ్లు వచ్చిన మహిళలకు మరోసారి గుడ్లను పంపిణీ చేస్తామని మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటామని ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు



# పంటలకు వాత.. ఎరువుల సబ్సిడికి కోత..!

> 2024-25 బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం సబ్సిడికి కోత పెట్టడంతో వ్యవసాయంపై పిడుగు పడినట్లు అవుతుండడంతో రైతులకు వ్యవసాయం అనేది గాలిలో దీపంగా మారిందని చెప్పవచ్చు.. ముఖ్యంగా గత 2022వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రైతుల కోసంప్రవేశ పెట్టిన ఒన్ నేషన్..ఒన్ ఫెర్టిలైజర్స్ అనే పథకాన్ని పూర్తిగా అమలు చేస్తేనే తప్పా రైతులు పంటలు పండించుకునేందుకు కాస్తావీలవుతుందని పలువురు మోతుబారి రైతులు తెలుపుతున్నారు..ముఖ్యంగా మార్కెట్‌లో విత్తనాలు, పురుగు మందుల ధరలు పెరగటం,కూలీల కొరత, చీడ,పీడల, నేలకోత, పంటలు గిట్టుబాటు ధరలు లభించకపోవడం వంటి సమస్యలతో వ్యవసాయం అనేది గాలిలోఉన్న దీపంగా మారింది..

- రైతులకు వ్యవసాయం..గాలిలో దీపం..
- ఒన్ నేషన్..ఒన్ ఫర్టిలైజర్స్ పథకం అమలు చేయాలి



**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం గతంలో అంటే 2024-25 బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన ఎరువుల సబ్సీడి కోతతో రైతులగుండెల్లో పిడుగు పడినట్లు, ఇప్పటికీ అనేక సమస్యలతో సతమతమవుతున్న వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపింది.. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేసినా ఫలితం శూన్యం. ఇక దేశ జనాభాలో 60 శాతానికి పైగా భారతదేశం లో వ్యవసాయమే జీవనాధారంగా 16 కోట్ల హెక్టారులలో రైతులు పంటలను సాగు చేస్తున్నట్లు సర్వే నివేధికలు ద్వారా తెలుస్తోంది.. మొత్తం మీద 60 శాతం వర్షాధారితంపై రైతులు పంటలు సాగు చేస్తున్నారు.. వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే ప్రాజెక్టులల్లోకి నీరు చేరి సేద్యానికి భరోసా కలుగుతుంది..అంతేకాక వ్యవసాయ ఉత్పాదికత ఎక్కువగాఉండటానికి పురాతన పద్ధతులే కారణం.. ఇతర దేశాల పరిశోధనలు ఆవిష్కారణ కారణంగా ఎప్పటికప్పుడు ఆధునిక విధానాలనుఅనుసరిస్తున్నాయి.. భూసారం పెంపుదలకు నేల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నాయి.. భారతలో ఆ దిశగా చర్యలు కొరవడుతున్నాయి.. 1960 దశకంలో హరిత విప్లవం తరువాత రసాయన ఎరువులు వాడకం పెరిగింది..ఇక మన దేశంలో ఎరువుల ఉత్పత్తిఅంతంత మాత్రమే కావడంతో రష్యా వంటి ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది..దీంతో ఎరువుల కొరత వేధిస్తోంది. ముఖ్యంగా సాగు కూడా జాప్యం అవుతోంది.. వ్యవసాయ సీజన్ మధ్యలో ఎరువులు పూర్తిగా రైతులకు లభ్యం కావడం లేదు.. అన్నదాతలకు అవసరమైన ఎరువులు అందించడానికి గతంలో వన్ నేషన్..వన్ ఫర్టిలైజర్స్ పథకాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం 2022లోప్రారంభించింది.. దీని ద్వారా సబ్సిడీ ఎరువులు అన్నిటిని కంపెనీలు భారత్ బ్రాండ్‌తో పంపిణీ చేస్తున్నాయి.. ఈ పథకం ద్వారాదేశ వ్యాప్తంగా సహకార సంఘాలు, ప్రభుత్వ సంస్థలు, దుకాణాలు రైతులకు ఎరువులు విక్రయిస్తున్నాయి.. అయినా సరే రైతులకష్టాలు మాత్రం తీరటం లేదు.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీతో రైతుకు ఒక్క బస్తా ఎరువు మాత్రమే లభిస్తుంది.. దీంతో రైతులుబ్లాక్ మార్కెట్లో ఎరువులను కొనుగోలు చేయక తప్పడం లేదు.. మరోపక్క రాష్ట్ర అవసరాల మేరకు కేంద్రం ఎరువులను సరఫరాచేయలేక పోతుంది.. ఎరువుల రంగం వ్యవసాయానికి ఎంతో కీలకమైంది.. వ్యవసాయంతో పాటు రైతుల జీవితాలతో ముడిపడి ఉంటుంది..కేంద్రం రైతులకు ఎరువులు అందించడంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది..అయితే దీనికి ప్రత్యామ్నాయంచూపకుండ రైతులను సన్నద్ధం చేయకుండా ఎరువుల సబ్సీడిని ఎత్తివేయటం అనర్థాలకు దారి తీసింది.. రాయితీలలో కోతలు లేకుండా విదేశీయుల ఎరువుల ఉత్పత్తి పెంపుదలకు కేంద్రం చర్యలు తీసుకోవాల్సి ఉంది.. రైతులకు మిశ్రమ వ్యవసాయం, పంటలమార్పులను ప్రోత్సాహించాలి.. రైతుకు నాణ్యమైన విత్తనాలు అందించే దిశ చర్యలు తీసుకోవాలి.. అప్పుడే దేశంలో వ్యవసాయంలాభసాటిగా ముందుకు సాగుతుందనేది రైతుల విశ్వాసం..

## జిల్లాలో ప్రశాంతంగా.. ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలు

**- డిఈవో శ్యామ్యూల్ పాల్**



**కర్నూలు విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్తః**
నేషనల్ మీన్స్-కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. ఆదివారం నగరంలోని బి క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్యూల్ పాల్ పరిశీలించారు. జిల్లాలో 4124 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 3960 మంది హాజరయ్యారు. పరీక్షకు 96 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 20 కేంద్రాలు ఏర్పాటు చేయగా కర్నూలులో 6, ఆదోని 9, పత్తికొండలో 9 కేంద్రాలున్నాయి. అన్నికేంద్రాలు పరీక్ష సజావుగా జరిగినట్లు పేర్కొన్నారు. ఇది జాతీయ ఆదాయ మరియు ప్రతిభ అధారిత పథక పరీక్ష కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు పేర్కొనా న్నరు. భారత ప్రభుత్వం నిర్వహించే ఈపరీక్షకు 8వ తరగతి విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం ఈపరీక్ష ఉత్తీర్ణత సాధిస్తే 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతినెల స్కాలర్‌షిప్ అందుతుందన్నారు.

## హిందూ.. జాతరకు.. పోటెత్తిన జన సందోహం..!

- రామానుజీయ్యర్ ..ఆదిత్యపరాశ్రీల ఉపన్యాశాలకు మంత్రముక్దులైన భక్త బృందం
- గోవిందానాస్మరణలతో మారు మ్రోగిన పురవీధులు
- మహాపాద జాతరకు హాజరైన కోట్ల సూర్య



**కోడుమూరు,డిసెంబర్ 7, ప్రభాతవార్త ః**
కోడుమూరు పట్టణంలో పుణనిర్మాణాలల్లో ఉన్న హరి హర క్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సందర్శనకై వచ్చిన శ్రీ రామానుజీయ్యర్ స్వామి,ఆదిత్యా పరాశ్రీ స్వాములచే సాగిన మహాపాదయాత్ర కార్యక్రమ వేడుకలల్లో హిందూ సమ్మేళనంతో పట్టణ పురవీధులు భక్త జన సందోహంతో నిండి పోయ్యాయి. హిందూ జాతరగా సాగిన ఈ పాదయాత్ర కార్యక్రమాలకు మాజీ కేంద్ర మంత్రి,డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్,బిజెపి రథసారధులు హాజరయ్యారు. ఈ యాత్ర స్థానిక శ్రీరాముల దేవాలయంలో నుంచి ప్రారంభమైంది. ముందుగా స్వాములు శ్రీరాముల దేవాయలంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డితో పాటు ఆలయ కమిటి సభ్యుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. ఆ తరువాత పట్టణ పురవీధుల గుండా మహాపాదయాత్ర సాగించారు. ఈ యాత్రలో మంగళవాయిద్యాలు, డబ్బు సప్పట్లు,అడుగడుగునా భక్త జన విన్యాసాలు,కోలాటాలను ప్రదర్శించారు. అంతే గాక ప్రధాన రహదారి గుండా భక్త జనం మంతా జై .. శ్రీరామ్,జై.జై శ్రీరామ్,గోవింతా నామస్మరణలతో మారుమ్రోగాయి. అనంతరం హరిహర క్షేతంను చేరుకున్న స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆ తరువాత శ్రీరామానుజీయ్యర్,ఆదిత్యా పరాశ్రీ స్వాములు ప్రసంగించారు. ఎన్నో జన్మల పుణ్యామార్గాలతో మానవ జన్మలను పొందుతున్నామన్నారు. అని న్న జాతుల కంటే మానవ జాతి ఎంతో మహోన్నతమైందని ఉద్భోదించారు. అయితే ఇటీవల కాలంలో మతాల పేరుతో హిందూ జాతిలో కళహాలను సృష్టించేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయన్నారు. ఇలాంటి వాటిపై హిందూ జాతి అంతా సమక్యైంగా సమ్మేళనంలో కలిసి పోవాలని పిలుపునిచ్చారు. అంతే గాక దుష్ట శక్తుల ప్రేరణకు హిందూవులంతా దూరం ఉండాలన్నారు. కోడుమూరులో నిర్మంచతలపెట్టిన హరి హర క్షేత్రం రాబోయ్యే రోజుల్లో పర్యాటక ప్రాంతంగా మారుతోందన్నారు. ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి అయ్యేందుకు హిందూ జాతి అంతా సహకారం అందించాలన్నారు. ఎక్కడ ఆలయ నిర్మాణాలు జరిగినా అక్కడ మనవంతు సహాయం తప్పని సరిగా అందించాలని సూచించారు. రాబోయ్యే రోజుల్లో పరమ శివుడు దర్శనంకు శ్రీశైలం,శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనంకు తిరుమలకు వెళ్లే భక్తులకు ఇక్కడున్న హరిహర క్షేత్రంలో దేవ దేవుళ్ల ధర్శనం కలిగే సౌకర్యాలు కలగే భాగ్యం భక్తులకు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధిపతి కె.వి సుబ్బారెడ్డి,విశ్వహిందూ పరిషత్ సౌత్ ఇండియా అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి,కర్నూలు జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మద్దిలేటి,ఆర్‌ఎస్‌ఎస్ అధినేత కర్నూలు జిల్లా సురేంద్రజీ,స్థానిక బిజెపీ నాయకులు సురేంద్ర, హరిహరక్షేతం ఆలయ కమిటి సభ్యులు పెనుమాడ రాజశేఖర్, ఎద్దుల సూర్యారెడ్డి,ఎద్దుల సత్యారెడ్డి,తిమ్మారెడ్డి, జె.వీరేష్, వేణు,దామోదరం,శ్రీనివాసులు,నర్రానాగేశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా.. స్వర్ణరధోత్సవం..!

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు07,ప్రభాతవార్త :**
శ్రీగిరి క్షేత్రంలో అరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకోని ఆదివారంనాడు బంగారు రథంపై శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపారు. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం,విశేష పూజలు చేసారు. అనంతరం స్వర్ణరధంపై కొలువై ఉన్న శ్రీస్వామిఅమ్మవార్లకు పూజాదికాలు నిర్వహించారు. ఈ పూజాదికాలకు ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. గంగధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నందిమండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో పలు కళా బృందాలు కోలాటం,తాళం భజన,డోలు వాయిధ్యం మొదలైన కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు,ధర్మకర్తల మండలి సభ్యులు, వేదపండితులు,పలువురు శాఖాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదోనిని జిల్లాగా.. ప్రకటించాలి

**: జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం**

**కర్నూలు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం వెనుకబాటుతనం నుంచి అభివృద్ధి చెందుతుందని బిజెపి అసెంబ్లీ నాగరాజ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి వక్తలు ప్రసంగించారు. ఆదోని ఆలూరు పత్తికొండ ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గాలు వెనుకబాటతనంతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పరిశ్రమలు విద్య వైద్య సదుపాయాలతో పాటు మోలిక వసతుల లోటు కూడా ఆ ప్రాంతాన్ని తీవ్రంగా నష్టపరుస్తుందన్నారు. ఈ మేరకు ఐదు నియోజకవర్గాల ప్రజలతో ఏర్పాటు చేసిన జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయన్నారు. ఈ యొక్క దీక్షలతో పాటు జిల్లా సాధన పోరాటానికి అందరూ మద్దతు ఇవ్వాలని సాధన సమితి కోరింది. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజుగౌడ్ మాట్లాడుతూ.. ఆదోని జిల్లా కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదోని ఉద్యమం విజయవాడ వరకు వినపడేలా గర్జించాలన్నారు. ఆదోని జిల్లా ఏర్పాటుతో ఐదు నియోజకవర్గాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని కర్నూల్ పశ్చిమ ప్రాంతంలో అత్యధికంగా ఎనుకబడిన ప్రాంతం ఆదోని అన్నారు. జిల్లా ఉద్యమం కోసం ఐదు నియోజకవర్గాల బంద్ కు ఈనెల 10వ తేదీన పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రఘురామయ్య, విరుపాక్షి, శ్రీనివాసచారి, నూర్ అహ్మద్, వీరేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.



# కొలనుభారతి అభివృద్ధికి.. అడుగులు..!





**కొత్తపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయాల పూర్వవైభవంపై ముఖ్యంగా అశ్రద్దకు గురైన పుణ్యక్షేత్రాలపై ప్రత్యేక దృష్టిసారించింది. అందులో భాగంగా జ్ఞానస్వరూపినిగా కొలిచే రాష్ట్రంలో సరస్వతి కొలువుతీరిన ఏకైక సరస్వతీ క్షేత్రం సమస్యల నిలయంగా మారింది. అభివృద్ధికి నోచుకోకపోవడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టి గోపురం పనులు జరుగుతుండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు మధ్యలోనే అగిపోయాయి. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆలయ అభివృద్ధికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రత్యేకించి అసెంబ్లీ సమావేశంలో కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైలం క్షేత్ర పరిధిలోకి చేర్చి అభివృద్ధి చేయాలని కోరడంతో ఇటీవల కొలనుభారతి క్షేత్రానికి శ్రీశైల క్షేత్రపరిధిలోకి చేర్చుతూ ఉత్తర్వులు జారీచేశారు. పర్యాటక ప్రదేశానికి అనువుగా ఉండడంతో పర్యాటకకేంద్రంగా తయారుచేస్తే ప్రభుత్వానికి కూడ ఆదాయం సమకూరుతుంది.

**ఆలయ అభివృద్ధిపై భక్తులు విన్నపాలుః** అమ్మవారికి నూతన ఆలయాన్ని నిర్మించేందుకు 9 సంవత్సరాల క్రితం టీడీపీ ప్రభుత్వంలో 2016 కృష్ణా పుష్కరాల నిధులు కోటీ రూపాయలతో నూతన ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రభుత్వం మారడంతో ఆలయ నిర్మాణ పనులు మధ్యలో అగిపోయాయి. ఆలయ ప్రాంగణంలో ఉన్న చారుఘోషిని నది కోనేరులో నీరు లేకపోవడం నిరూత్సాహపడుతున్నారు. కార్తీకమాసం, శ్రావణమాసం, శివరాత్రి సమయాల్లో కోనేరుల్లో స్నానాలుచేసి అమ్మవారిని దర్శించుకుంటే పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. అలా ఎంతో విశిష్టతగా భావించే కోనేరులో నీరులేకపోవడంతో అవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కోనేరు పునఃనిర్మాణం చేపట్టాలిః** నిత్యం వందలాది భక్తులు తరలివచ్చే అమ్మవారి ఆలయంలో సౌకర్యాలు కరువయ్యాయి. సుదీర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు షెల్టర్‌లు లేవు. ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్లు, మరమ్మత్తులకు గురికావడంతో తాత్కాలికంగా మూడు మరుగుదొడ్లు నిర్మించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చినప్పుడు మరుగుదొడ్లకు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారు. శివపురం గూడెం కొలనుభారతి క్షేత్రానికి బీటి రహదారి లేకపోవడంతో వర్షంపడితే ఆ దారిలో క్షేత్రానికి చేరుకోవడానికి భక్తులకు దారి కష్టాలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం సహకారంతో జరగబోయే దత్తత స్వీకరణ ద్వారా అమ్మవారి ఆలయానికి ఇకపై శ్రీశైలం దేవస్థానం నుంచి శాశ్వత నిధులు, ప్రతిష్టమైన నిర్వహణ యంత్రాంగం పర్యాటకరంగంలో ప్రత్యేక స్థానం లభించనుంది.



**ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వాయిస్ః** బాసర తరహాలో కొలనుభారతి క్షేత్రాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తాను. కొలనుభారతి క్షేత్ర ఆలయాన్ని శ్రీశైలం దేవస్థానంలో కలపడం శుభపరిణామం. కొలనుభారతి ఆలయాన్ని శాశ్వతంగా అభివృద్ధి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కొలనుభారతి అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయశాఖ మంత్రితో కలిసి ఆలయ అభివృద్ధికి కావాల్సిన చర్యలు వివరించారు. అదేవిధంగా సప్తనదులు సంగమేశ్వరం, ప్రాతకోటలో వెలిసిన నాగలింగేశ్వర ఆలయం ఈరెండు ఆలయాలను కూడ శ్రీశైల ట్రస్ట్‌లో కలిపేవిధంగా నావంతు ప్రయత్నం చేస్తాను.



## ఆదమరిస్తే ప్రమాదమే..!

- ప్రమాదకరంగా మారిన రహదారులు...
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**దేవనకొండ, డిసెంబరు 7, ప్రభాతవార్త;**
మండలంలోని పల్లెదొడ్డి గ్రామ సమీపంలోని రహదారి అధ్వానంగా మారింది. ఈ రహదారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపునీరు నిల్వ ఉంటున్నాయి. ఇటుగా వెళ్లేందుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదమరిచి ఈ మార్గంలో ప్రయాణిస్తే ఇక అంతే సంగతులని ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి గుండా మండలంలోని వెంకటాపురం, బుర్రకుంట, జిల్లెడబుడకల, మాదాపురం, ఓబుళాపురం గ్రామాలకు ప్రజలు ఆటోలు, మోటార్ సైకిళ్ల తదితర వాహనాల్లో వెళ్తుంటారు. గతంలో కొందరు వాహనదారులు ఈ మార్గం గుండా వెళ్లి అధ్వానంగా ఉండడంతో కింద పడి గాయాలపాలైన ఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చి రహదారిని బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించండి..!

**- కరాటేతో పాటు విద్యలో రాణించాలని పిలుపు - ఏపీసిటోరియో కరాటే చాంఫియన్‌షిఫ్-2025ను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి**




**బనగానపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్తః** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని బనగానపల్లెపట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. జన్ సీటోరియో కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఏపీ సిటోరియోకరాటే చాంఫియన్‌షిప్-2025 కార్యక్రమానికి బీసీ రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరాటే పోటీలను ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ కరాటే ఒకప్పుడు కేవలం ఆత్మరక్షణ కోసమే నేర్చుకునేవారని ప్రస్తుతం కరాటేను క్రీడా కూడ గుర్తించడం శుభపరిణామం అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచి కరాటేలో శిక్షణ ఇప్పిస్తే శారీరకంగా చాల దృడంగా ఉంటారన్నారు. పిల్లలను చిన్నవయసు నుండి కష్టం విలువ తెలపాలన్నారు. ప్రస్తుత సమాజంలో తమ పిల్లలను ఎంతో గారాభంగా అల్లారు ముద్దుగా పెంచుతున్నారని దీని వల్ల వారి జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. దీని వల్ల చిన్న చిన్న సమస్యలకు కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. పిల్లలపై ప్రేమ ఉండడం తప్పుకాదు కానీ ప్రేమతో పాటు వారికి క్రమశిక్షణ పెద్దల పట్ల గౌరవ మర్యాదలుండేలా చూసుకోవాలన్నారు. సమాజం పట్ల గౌరవం ఉన్నవారు జీవితంలో రాణిస్తారన్నారు. పిల్లలకు మంచి విద్యాబుద్దులు నేర్పించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా వారిని ప్రోత స్రహించాలని సూచించారు. ఏపీఎస్‌టియు వైస్ ప్రసిడెంట్ కె ప్రతాప్‌కుమార్, జడ్‌ఎస్‌కేప నంద్యాల జిల్లా ప్రసిడెంట్ కళ్యాణ్, జనరల్‌సెక్రెటరీ సూర్య వంశీల ఆధ్వర్యంలో పట్టణంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బనగానపల్లె పట్టణ సిఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలు కరాటే నేర్చుకోవడంతో విద్యను నిర్లక్ష్యం చేయరాదన్నారు. కరాటే వల్ల క్రమశిక్షణతో పాటు శారీరకంగా ధృడత్వం లభిస్తుందన్నారు. కరాటేలో మెలకువలు నేర్చుకొని రాష్ట్రస్థాయిలోరాణించాలని అకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు బీసీ రాజారెడ్డితో పాటు సిఐ ప్రవీణ్‌కుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఒలంపిక్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, నెహ్రు విద్యాసంస్థల డైరెక్టర్ కోడూరు రవితేజ రెడ్డి, టిడిపి నాయకులు అల్తాఫ్, కరాటే క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో సమస్యలు వెంటనే పరిష్కారించాలి

**నందికొట్కూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త :**



స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కళాశాల ఆవరణంలో కళాశాల నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.రఘురాంమూర్తి హాజరయ్యారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ ఆవరణంలో వర్షపు రోజులు తరబడి నిలిచి అపరిశ్రుభంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున పాలకులు, నాయకులు స్పంధించి వెంటనే వర్షపు నీరు బయటికి వెళ్ళేందుకు డ్రైనేజీ వ్యవస్థను, క్రీడా మైదానం శుభ్రత, కళాశాల ప్రాంగణంలో నడిచేందుకు ఇబ్బందికరంగా ఉన్నందున రోడ్లు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకేషనల్ కోర్సులను ఏర్పాటు చేయడంతో పాటు నూతన గ్రంధాలయ సౌకర్యం, క్రీడల్లో రాణించేందుకు జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు షెడ్డును, మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ధుష్యంత్, ఆంజనేయులు, రవికుమార్, జగన్, వినయ్, అబ్దుల్లా, సూరి, ఫరూక్ పాల్గొన్నారు.

# మాసపేట లో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**మిడుతూరు, డిసెంబరు 4,ప్రభాతవార్త:**




మండల పరిధిలోని మాసపేట గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో ఆదివారం అల్కేమ్ ఇంటర్నేషల్ ప్రైవేట్ లిమిటెడ్ వలీ టుబాకో ట్రేడర్స్ అధినేతలు అబ్దుల్‌సలాం, వలిబాషష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పంధన లభించింది. ఆదివారం ఈ కార్యక్రమాన్ని మిడుతూరు మండల జడ్పీటిసి పర్వత యుగంధర్‌రెడ్డి, వంగూరు జనార్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శంషూన్‌భీ, కంపెఈ ఏరియా ఇన్‌చార్జ్ కె.అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరానికి కర్నూలు సన్‌రైస్ హామాస్పటల్ డాక్టర్.స్పూర్థిరెడ్డి, జనరల్ ఫిజీషియన్ వెంకటేశ్వర్లు రోగులకు చికిత్స అంధించారు. బీపీ,షుగర్‌కంటి చికిత్సలు తదితర వాటి గురించి చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. దాదాపు 155 మంది ప్రజలు హాజరయ్యారు. ఏదైన ఆరోగ్య సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంద్రించాలని ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మధుసూధన్‌రెడ్డి, అన్వర్‌బాష, వైసిపి మండల కార్యదర్శి కలమందలపాడు మహాబూబ్‌బాష, షఫి, సిరాజ్‌బాష, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అటల్.. మోదీ సుపరిపాలన యాత్ర.. సన్నాహాక సమావేశం

**పత్తికొండ, డిసెంబరు 7,ప్రభాతవార్త:**



అటల్..మోదీ సుపరిపాలన యాత్రను పురష్కారించుకొని కర్నూలు జిల్లా అధ్యక్షుల అసెంబ్లీ సన్నాహాక పర్యటనలో భాగంగా ఆదివారం పత్తికొండలో కో-కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు కరణం నరేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా అధ్యక్షుడు అక్కమతోట రామకృష్ణ మాట్లాడుతు త్వరలో జరిగే అటల్ జీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిశ్శా నిర్దేశం చేశారు.అలాగే ఈ నెల 12న కర్నూలులో అటల్ బిహార్ వాజ్‌పేయి విగ్రహా ఆవిష్కరణకు పత్తికొండ నుండి భారీగా తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ యాత్ర కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హుస్సేన్, అప్పయాదవ్, బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసాచారి, కౌన్సిలింగ్ మెంబరు పూన మల్లికార్జున, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్‌చార్జ్ సీసీ రంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకరయ్యాచారి, మండల ప్రధాన కార్యదర్శి మాలేకర్ వీరేష్, జిల్లా ఉపాధ్యాక్షుడు బ్రహ్మయ్య, గోరంట్ల కరణం చంద్రన్న, గోపాల్ రాంపల్లి రంగయ్య, తుగ్గలి మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మన్న, దేవకుంట రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 7, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# శ్రీకాళికామాత ఆలయ అధ్యక్షులు దురుగడ్డ రవీంద్రాచారి దంపతులకు సన్మానం

**ఆళ్లగడ్డ, డిసెంబరు 7, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పట్టణంలో శ్రీశారద శిల్పకళా మందిరం అవరణలో ఆదివారం భవాని దీక్షభక్త బృందం శ్రీకాళికామాత ఆలయ కమిటీ చైర్మన్ దురుగడ్డ రవీంద్రాచారి దంపతులను ఘనంగా సన్మానించారు. దీక్షలు స్వీకరించిన భవాని సంఘం ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. ఇందుకు భవాని దీక్ష బృందానికి అన్నివిధాలుగా సహకరించిన శ్రీకాళికామాత ఆలయ అధ్యక్షుడు బిక్షదాత రవీంద్రాచారి దంపతులను భవాని దీక్షదారులు శాలువ, పూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 7 , ప్రభాతవార్త :**




శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీ ఉమామహేశ్వరకళాక్షేత్రం,విజయవాడ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయకకౌత్వం, శివాష్టకం, మూషికవాహన,గరుడ గమన తదితర గీతాలకు హర్షిణీ, చైత్ర, బిందు, సమర్చల, లిఖిత, రోహిత తదితరులు నృత్య ప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సం ప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**- రాష్ట్ర ఎన్జీవో సహాధ్యక్షులు వి.దస్తగిరిరెడ్డి**

**ఆళ్లగడ్డ, డిసెంబరు 7, ప్రభాతవార్తః**



హెల్త్ కమిషనర్ డిసెంబరు 3న సాయంత్రం 5.30 గంటల సమయంలో గనపవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అకస్మిక తనిఖీచేసి సిబ్బందిని సస్పెండ్‌చేయాల్సిందిగా డైరెక్టర్ అఫ్ హెల్త్ వారికి సూచించి మొత్తం 12 మంది సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందని వారి సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర ఎన్‌జివో సహాధ్యక్షుడు దస్తగిరిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆళ్లగడ్డ ఎన్జీవో భవన్‌లో ఎన్జీవో నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 3న రాష్ట్రంలోని పల్నాటి జిల్లా గణపవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మొత్తం ఉద్యోగుల్లో 9 మంది ఉద్యోగులు ఉదయం 9 నుంచి 4 గంటల వరకు విధులకు హాజరయ్యారని మిగతా ముగ్గురు ఉద్యోగులు ఒకరు ఫీల్డ్‌చైల్డ్ లీవ్‌లో, మిగతా ఇద్దరు ముందస్తు అనుమతి సెలవులో ఉన్నారన్నారు. తనిఖీ అధికారులు ఈవిషయాన్ని గమనించకుండా ఎటువంటి విచారణ చేయకుండా మొత్తం 12 మంది సిబ్బందిని సస్పెన్షన్ చేయడం చాల బాధకరం అన్నారు. ఈచర్య రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్యశాఖాధికారులు ఖాళీలను భర్తీచేయకుండా 24 గంటల ఆసుపత్రి ఎలా నిర్వహించాలో రాష్ట్ర అధికారులు తెలియజేయాలని కోరారు. ఉన్న సిబ్బందికి పనిబారం పెంచుతూ వారినే సస్పెన్షన్‌కు గురిచేయడం సరికాదాన్నరు. ఈవిషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు సాగర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఈ సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని హామి ఇచ్చారని ఆయన తెలిపారు. ఈసమావేశంలో తాలూక అధ్యక్షులు ఐ నాగార్జున్‌రెడ్డి, సెక్రెటరీ బాలస్వామి, ట్రెజరర్ శివచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించిన లక్ష్మాపురం సర్పంచ్ సుజాత

**పగిడ్యాల, డిశబరు 7,ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శనివారం కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఆదివారం సర్పంచ్ సిరిగి సుజాత తెలిపారు. ఈ సందర్భగా సర్పంచ్ సిరిగిరి సుజాత మాట్లాడుతూ పగిడ్యాల నుండి నందికొట్కూరు రోడ్డు శిథిలావస్థకు చేరుకుంది. లక్ష్మాపురం అంచ నుండి ప్రాతకోటకు వెళ్ళేరోడ్డు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో నిత్యం ప్రమాదాలు చేటుచేకుంటున్నాయి. సకాలంలో బస్సులు తిరగనందున నందికొట్కూరులో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో విద్యార్థినీ, విద్యార్థులు ఆర్‌టిసి బస్సులను నిలిపవేసి ధర్నాలు చేసిన సంఘటలను జరిగాయానీ సిఎంకు వివరించంగా సిఎం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామనీ తెలిపారు. బేడబుడగజంగంకులాన్ని ఎస్సీ జాభితాలో చేర్పించాలనీ, మీహాయాంలో ఎస్సీ జాభితాలో చేర్పడంవల్ల ఎంతో మంది ఉన్నత విద్యను అభ్యషించారన్నారు. ఓసిలో ఉన్నందున పిల్లలను చదివించలేక ఆర్థారంగా చదువులు మానేసి భిచ్చాటన కొందరుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారనీ,కావున ఎస్సీ జాభితాలో చేర్పిస్తే జీవితాంతం బేడబుడగజంగం కులం రుణపడివుంటారనీ సిఎంను కోరగా ఎస్సీ జాభితాలో చేర్పించాలనీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపామనీఆమోధం రాగానే బేడబుడగజంగం కులాన్ని ఎస్సీ జాభితాలో చేర్పిస్తామనీ సిఎం చెప్పారన్నారు. లక్ష్మాపురం గ్రామాన్ని ప్రథమంగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడంతో ప్రథమంగా సర్పంచ్ కావడం జరిగిందనీ, కావున గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయించాలనీ సిఎంను కోరగా సానుకూలంగా సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పందించారనీ సర్పంచ్ సిరిగిరి సుజాత తెలిపారు.

# గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు

**- స్పందించిన పంచాయతీ సిబ్బంది - పందులను పట్టుకెళ్లిన వాటి యజమానులు**

**గోనెగండ్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో పందులు విచ్చల విడిగా సంచరిస్తు గ్రామస్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని గ్రామస్థులు గత మూడు రోజుల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఇందుకు స్పందించిన పంచాయతీ సిబ్బందిపందుల యజమానులను పిలిపించి వాటిని తీసుకువెళ్లాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని గోనెగండ్ల ఈవోఆర్‌డీ ఆనంతశయన హెచ్చరించడంతో ఆదివారం కోడుమూడుకు చెందిన పందుల యజమానులు వాటిని పట్టుకెళ్లారు.గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విషయం తెలుసుకున్న డీపీవో తనను వివరణ కోరినట్లు ఈవోఆర్‌డీ ఆనంతశయన తెలిపారు.ప్రస్తుతం పలు రకాల రోగాలు ప్రబలుతుండటంతో చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.పందుల యజమానులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు ఆనంత శయన తెలిపారు.

# సాంస్కృతి అద్యాత్మిక భాషా ఐక్యతను ప్రోత్సహిస్తూ అవగాహణ ర్యాలీ

**నంద్యాల, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**




తమిళ బారతీయ సంద్రదాయంలో నిక్షిప్తమైన నాగరితను మార్గాన్ని పునర్ అన్వేషిసూత్త సేజ్ అగస్త్యవేహికిల్ ఎక్స్‌హిస్తూ రాష్ట్రాల మధ్య అవగామణను పెంపొందించడమే కాశీతమిళ సంఘం ఉద్దేశ్యంనిర్వహకులలు చెప్పారు. నేషనల్ ఇన్‌స్టిట్యూన్ అఫ్ సిద్ధఅధ్వర్యంలో నిర్వహించినయెగా సేషన్‌తో ప్రారంబించారు. కెటిఎన్ 4.0లో బాగంగా నిర్వహిస్తున్న సేవ్ ఒక చారిత్రాక కార్ ర్యాలీగా తమిళ బారతీయ సంప్రదాయాలల్లో లోతుగా నిక్షిప్తమైన ప్రాచీన నాగితకత మార్గాన్ని పునర్దురించడమే లక్ష్యంగా సాగుతోందని సేవ్ బృందము నంద్యాల జిల్లాకు చేరుకోగా అర్డివోవిశ్వనాదు, తహశీలుదారు శ్రీనివాసులుమాట్లాడుతూ యాత్ర విజయవంతము కావాలని శుబాకాంక్షలు తెలిపారు.దక్షణ రాయలసీమలోని నంద్యాలప్రాంతం సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వం అనేక నంది దేవాలయాల కోసం ప్రసిద్ధి చెందిందన్నారు. డిశంబరు 2న తమిళ నాడు లోని తెంకాసి నుండి ప్రారంబమైన ఈ యాత్ర మొత్తంత 9 రోజుల ప్రయాణం అనంతరము డిశంబరు 10న కాశీ చేరుకోనుంది సుమారు 20కార్లు 100మంది పాల్గొన్నఈ ర్యాలీ 2460 కిలోమీటర్ల దూరాన్నిఇ ప్రయాణిస్తున్నారు సేజ్ అగస్త్యతో అనుబందమైన పురాతమార్గిన్ని అనుసరిస్తూ ఈ యాత్ర తమిళనాడి బారత జ్ఞాన వ్యవస్థలపై చేసిన విలువైన కృషి ని ప్రతిబింబిస్తోందన్నారు.

# 10న రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రోడ్డు దిగ్బంధనం

**దేవనకొండ, డిసెంబరు 7 , ప్రభాతవార్త ;**

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన ఆస్పరి చౌరస్తాలో చేపట్టే రోడ్డు దిగ్బంధన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను క్వింటాల్‌కు రూ.12 వేలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ వారు పత్తి పంట కొనుగోలులో పెట్టిన షరతులు రద్దు చేయాలన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ ఏడాది రైతులు వేసిన ప్రధాన పంటలు పత్తి, ఉల్లి, టమాటా, వేరుశనగ, ఆముదం, జొన్న, సజ్జ పంటలు సాగుచేశారని, అధిక వర్షాలు, తుఫాన్‌ల వల్ల తీవ్ర నష్టం జరిగిందన్నారు. రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. 10న చేపట్టే రోడ్డు దిగ్బంధన కార్యక్రమంలో రైతులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్‌ఎఫ్‌ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు**

**ఆదోనిలీగల్, డిసెంబరు 7, ప్రభాతవార్త ;**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు సంజయ్ అన్నారు. ఆదివారం ఆదోని పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గోడ పత్రికలను ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు సంజయ్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ర 25వ మహాసభలు తిరుపతి నగరంలో ఈనెల 12, 13, 14వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎలిపారు. ఈనెల 12న ర్యాలీ బహిరంగ సభ ఇందిరా మైదానంలో నిర్వహిస్తున్నామన్నారు. వేలాది మంది విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి 500 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై, రాష్ట్ర విద్యారంగ అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తున్న నేటికీ విద్యారంగ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, మెస్ చార్జీలు పెంచాలన్నారు. గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్‌ఎం పోస్టులు భర్తీ చేయాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మణికంఠ, జగన్, ఉత్తేజ్, నాగరాజు, కార్తీక్, మహేష్ పాల్గొన్నారు.

# ఇప్పటికే అభివృద్ధి చెందిన ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదు

**కర్నూలు విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్తః**

రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు కాక ఇంకా ఎటువంటి అభివృద్ధికి నోచుకొని దయనీయస్థితిలో గిరిజనుల స్థితిగతులు ఉన్నప్పటికి ఆర్థికంగా, సామాజికంగా, సాంఘీకంగా రాజకీయంగా ఇలా అన్నివిధాల అభివృద్ధిలో ఎంతో ముందున్న ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాల ప్రభుత్వ ప్రయత్నాలు ప్రభుత్వాలు విరమించుకోవాలని బంజారా సుగాలి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సుగాలి బంజారా నాయకుల సమావేశం స్థానిక డ్రైవర్ల అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా బంజరా సుగాలి నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే అభివృద్ధి చెందిన ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదనే అంశంపై చర్చించారు. సమావేశంలో బంజారా సుగాలి నాయకులు ఆర్ కైలాస్ నాయక్, నాగరాజు నాయక్, బద్దు నాయక్, వెంకటరమణ నాయక్, జయరాం నాయక్, సీమ కృష్ణ, రాము నాయక్, సేవాలాల్ నాయక్, డా.రంగా నాయక్, శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణుల హక్కులను ఐక్యంగా సాధించుకుందాం..!

**: ఆత్మకూరు మండలం విశ్వబ్రాహ్మణుల నూతన సంఘం ఎంపి : రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో విశ్వబ్రాహ్మణులు అభివృద్ధి చెందాలి : అధ్యక్షుడిగా ఎన్నికైన కె.ఎన్.మహేష్ ఆచారి.. : విశ్వబ్రాహ్మణుల సంఘం సభ్యులకు ఘనంగా సన్మానం**



**ఆత్మకూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** విశ్వబ్రాహ్మణులు రాష్ట్రంలో రాజకీయంగా ఆర్థికంగా ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందే విధంగా అందరిని ఏకతాటిగా నడిపించి విశ్వబ్రాహ్మణుల హక్కులను సమస్యలను పరిష్కరించుకునే విధంగా నూతన కార్యవర్గ సంఘం ఏర్పాటు చేసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆత్మకూరు విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు కె.ఎన్.మహేష్ ఆచారి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో విశ్వబ్రాహ్మణుల నూతన సంఘానికి ముఖ్య అతిథులుగా ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన బాణాల మోహన్ ఆచారి,నరసింహ ఆచారి,పర్యావరణ ప్రేమికుడు వెంకటసుబ్బయ్య ఆచారి,లు నూతన సంఘాన్ని ఎంపిక చేశారు. ఈ నూతన విశ్వబ్రాహ్మణుల సంఘం లో ఆత్మకూరు పట్టణానికి చెందిన అధ్యక్షులుగా కందుకూరి మహేష్ ఆచారి, ఉపాధ్యక్షులుగా మదన్ మోహన్ ఆచారి,ప్రధాన కార్యదర్శిగా మారుతీ ప్రసాద్ కృష్ణాపురం, ఉప కార్యదర్శిగా బాపనంతపురం గ్రామానికి చెందిన టి. మహేష్ ఆచారి, కోశాధికారిగా రామాచారి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి కరివేన గ్రామానికి చెందిన నాగ శేషయ్య సుబ్బయ్య కురుకున్న గ్రామానికి చెందిన ఓంకారం ఆచారి రాఘవయ్య ఆచారి ఆత్మకూరు పట్టణానికి చెందిన కె.వి సురేష్ కుమార్ ఆచారి నరసింహ ఆచారి ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన బాణాల పవన్ కళ్యాణ్ ఆచారి సిద్దాపురం శేఖర్ ఆచారి బాపనంతపురం మహేష్ ఆచారి లతో కార్యవర్గం ఎంపిక చేసి నూతన సంఘాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ యువతకు ప్రాధాన్యత కల్పించిన సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఆర్థికంగా రాజకీయంగా ఉపాధి అవకాశాలు లేక ఎంతోమంది నిరుద్యోగులు చదువుకొని ఇళ్ళకే పరిమితమైన వారందరికీ సంఘం తరపున మంచి ప్రోత్సాహం అందించి సంఘాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. సంఘం నూతన కమిటీకి ముఖ్య అతిథులు ఘనంగా పూలమాలలు శాలువాలతో ఘన సన్మానం చేశారు.

## యల్.నగరంలో వివాహిత ఆత్మహత్య

**– భర్తను మద్యం మానమని చెప్పిన విననందుకు ఆవేశంలో ఆత్మహత్య చేసుకున్న వైనం..**

**వెల్దుర్తి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని యల్.నగరంలో ఓ వివాహిత భర్తను మద్యం మానమని చెప్పిన విననందుకు ఆవేశంలో ఆత్మహత్య యత్నం చేసుకున్న వైనం శనివారం రాత్రి చోటుచేసుకుంది.కుటుంబసభ్యుల వివరాల మేరకు నంద్యాల జిల్లా,బనగానపల్లి మండలం రామక్రిష్ణాపురం గ్రామానికి చెందిన కురువ సుజాతను యల్.నగరంకు చెందిన చంద్రశేఖర్‌కు 16 సంవత్సరాల క్రితం పెద్దలు కట్నకానుకలతో వివాహం చేశారు.అయితే ఆమె భర్త మద్యం సేవించి గొడవపడుతూ ఉండేవాడని,భార్య సుహాసిని మద్యం మానమని భర్తకు పదేపదే చెప్పిన వినకపోవడంతో ఆమె ఆవేశంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది.గమనించిన భర్త చంద్రశేఖర్,కుటుంబసభ్యులు ఆమెను వైద్యసేవలకై వెల్దుర్తి సిహెచ్‌సికి తీసుకువచ్చారు.ఇక్కడ వైద్యులు డాక్టర్ సోమశంకరవర ప్రసాద్ వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో వారు కర్నూలుకు తీసుకెళ్లారు.అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమె మార్గమధ్యలోనే ఆదివారం చనిపోయినట్లు తెలిపారని సమాచారం.వీరికి ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు సంతానంగా ఉన్నారు.మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు విచారణ చేపట్టారు.

## శ్మశానం కోసం భూమి విరాళం

**హాలహర్వి, డిసెంబరు 7, ప్రభాతవార్త ;**



మండలంలోని పచ్చారపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా శ్మశానం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పచ్చారపల్లి గ్రామంలో శ్మశాన స్థలం చూపాలని పలుమార్లు జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఆ గ్రామస్తుల ప్రయత్నం ఫలించలేదు. దీంతో పచ్చారపల్లి గ్రామానికి చెందిన ప్రహ్లాదరెడ్డి గ్రామానికి సమీపంలో ఉండే తన సొంత భూమి 1.14 ఎకరా భూమిని శ్మశానం కోసం దానం చేశాడు. ఎన్నో ఏళ్లుగా శ్మశానం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు ప్రహ్లాదరెడ్డి తన సొంత భూమిని శ్మశానం కోసం దానం చేయడం హర్షణీయమని గ్రామస్తులు కొనియాడారు. అలాగే గ్రామాల్లో ఇంటి స్థలం లేని నిరుపేదలకు తన సొంత ఎకరా పొలం ఇంటి స్థలాల కోసం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. శ్మశానం స్థలం, ఇంటి స్థలాల కోసం ప్రహ్లాద్‌రెడ్డి భూమిని దానం చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

**– వైఎస్సార్సీపీ నాయకులు విఖ్యాత్‌రెడ్డి డిమాండ్**

**మంత్రాలయం, డిసెంబరు 7, ప్రభాతవార్త ;**



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని వైఎస్సార్సీపీ నాయకులు విఖ్యాత్‌రెడ్డి అన్నారు. మండలంలోని కల్లుదేవకుంట గ్రామంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ సంతకాల సేకరణ చేశారు. రాబోయేది మరలా వైసీపీ ప్రభుత్వమేనని చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వమే విరమించుకోవాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేదలకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులకు ఉచిత విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలన్నారు. లేనిపక్షంలో వైసీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సుధాకర్, నరసన్న, జయరాజ్, రామంజిని, వినోద్, మోజేష్, బోయ రాగన్న, బోయ సంజీవప్ప, కురువ రఘు, చదువు వెంకటేష్, చదువు వీరేష్, చదువు మల్లి, బోయ రంగనాథ్ పాల్గొన్నారు.

## చిన్ననాగప్ప మృతి పార్టీకి తీరనిలోటు

**– టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి**

**మంత్రాలయం, డిసెంబరు 7, ప్రభాతవార్త ;**



మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కురువ చిన్న నాగప్ప మృతి పార్టీకి తీరనిలోటని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సోదరులు రఘునాథ్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన నాగప్ప కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. నాగప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు నరసింహులు, హనుమంతు, గోపాల్, రజాక్, బొజ్జప్ప, ఇజ్రాయెల్, నాగరాజు, అల్లింగ, రవి పాల్గొన్నారు.

## నేరప్రవృత్తి స్వస్తిపలికి సమాజములో గౌరవంగా బ్రతకండి

**నంద్యాల, డిసెంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి :**



రౌడీిగ షీటర్లుగా ముద్ర పడ్డ వారు నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజములో గౌరవ గా బ్రతుకుతూ చట్ట వ్యతిరేఖ కార్యకాలాపలకు దూరంగా ఉండలని పోలీసులు కోరారు. జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ అదేశాల మేరకు నేరనియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అదికారులు అయా పోలీసుస్టేషన్‌లో నివసిస్తున్న రౌడీ షీటర్లకు నేరచరిత్ర గలవారికి చెడు నగతకలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతోజీవించాలని నేరవృత్తికి స్వస్తి పలకాలని చట్ట వ్యతిరేఖకార్యకలాపాలకు దూరంగా ఉండలాని కౌల్సింగ్ నిర్వహించారు.అనంతరము వరాఉ జీవిస్తున్న విదానము జీవనోపాదికి చేస్తున్న వృత్తులపై అరా



తీశారు.అసాంఘిక చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలలో పాల్గొన రాదని మీపై నిరంతరము నిఘా ఉంటుందని పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలోలమపాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడము జరుగు తుందని పోలీసులు అదికారులు హెచ్చరించారు.

## హరిజన వాడలో విద్యుత్ స్థంబాల ఏర్పాటు

**కోడుమూరు,డిసెంబర్ 7, ప్రభాతవార్త ః**

కోడుమూరు మండలం అనుగొండ గ్రామంలో ఆదివారం హరిజన వాడలో మూడు విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారు. గత కొంత కాలంగా హరిజన వాడలో విద్యుత్ స్థంబాలు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ అనుగొండ రామక్రిష్ణారెడ్డి జిల్లా కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి,కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరిల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు నేతలు ఎ.పి ట్రాన్స్‌కో ఎస్.ఇ దృష్టికి తీసుకుపోవడంతో అధికారుల స్పందించి గ్రామానికి మూడు విద్యుత్ స్థంబాలను మంజూరు చేశారు. దీంతో గ్రామంలో మంజూరైన విద్యుత్ స్థంబాల ఏర్పాటు కార్యక్రమాన్ని స్థానిక ట్రాన్స్‌కో అధికారులు చేపట్టారు. అడిగిన వెంటనే టీడీపీ నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి,ఎమ్మెల్యే దస్తగిరికి,మండల కన్వీనర్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గురుతర భాద్యత ఎంతో మహోన్నతమైంది

**– పూర్వ విద్యార్థుల కలయికతో ఒకటైన సమైళనం**

**కోడుమూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త ః**



విద్యార్థుల భవిష్యత్ మార్గాలను అధిరోదించేందుకు కీలకమైన వృత్తి గురువులదని, ఈ బాద్యత ఎంతో మహోన్నతమైందని రిటైర్డు ఉపాధ్యాయులు జి.సుంకన్న అన్నారు. స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపంలో 1977-78వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గత 47 ఏళ్ల కింద చదువులందించిన గురువులకు ఇక్కడ జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అరుదైన గౌరవాన్ని అందించారు. ఆ తరువాత విశ్రాంతి జీవితం అనుభవిస్తున్న ఉపాధ్యాయులైన సుంకయ్య,శివరామయ్యలకు పూర్వ విద్యార్థులు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా ఒక్కచోటికి చేరుకున్న సందర్భంగా వారి బాల్య స్నేహాన్ని మరో సారి గుర్తుకు చేసుకుంటూ ఒకరికొకరు పరిచాయాలు చేసుకొని ఎంతో సరదాగా సంబరాలు చేసుకున్నారు. ఇదే స్నేహం చివరి వరకు కొనసాగాలని ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా అప్యాయతను చాటుకున్నారు. అదే విధంగా అమరులైన ఉపాధ్యాయులకు,పూర్వ విద్యార్థులకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వక్తలు ప్రసంగించారు. విద్యార్థులకు విద్యార్థి దశ మరుపురానిదన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనంత రామక్రిష్ణ,పట్నం సుధాకర్, వెంకటేశ్వరప్ప, ఎల్లప్ప, వహాబు, వేణుగోపాల్‌రెడ్డి, రాజశేఖర్‌గుప్తా, రమణ కేశవరెడ్డి, విశ్వనాథం, నబీ రసూల్, కబీర్ అహ్మద్, శ్రీరామ్‌రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, నందిగామ సురేష్, కె.యి సరస్వతి, కె.భాగ్యమ్మ, అరుణ, పద్మావతి, గౌరి, సైనాస్ బేగం, నాగమణి, నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష దీపోత్సవం

**– వేలాదిమంది తరలివచ్చిన భక్తులు – ఆడపడుచులకు ఒడిబియ్యం**





**హాలహర్వి, డిసెంబరు 7 , ప్రభాతవార్త;** మండల పరిధిలోని జె.హొసళ్లి గ్రామంలో శ్రీ పట్టదస్వామి వారి లక్ష దీపోత్స వ కార్యక్రమం ఘనంగా జరిగింది. లక్ష దీపోత్స వ ఉత్స వాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందిన ఆడపడులకు ఒడిబియ్యం వేశారు. లక్ష దీపోత్స వం సందర్భంగా సాయంత్రం స్వామివారికి మంగళహారతులు, కోలాట, నందికోలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వమించారు. అనంతరం పట్టదస్వామి పీఠాధిపతి శంభులింగ మరిదేవరు మంత్రోచ్ఛరణ లతో భక్తులు లక్ష దీపోత్స వాలను వెలిగించారు. లక్ష దీపోత్స వ సందర్భంగా భక్తి పారవశ్యంతో జె.హొసళ్లి గ్రామం మార్మోగింది. లక్ష దీపోత్స వం సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి శంభులింగ మరిదేవరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని సూచించారు. ఆధ్యాత్మిక భావాల వల్ల మనశ్శాంతి, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. గ్రామపెద్దలు రాజశేఖర్‌గౌడ్, సిద్దుస్వామి, తిప్పయ్యస్వామి, పచ్చారపల్లి ప్రహ్లాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి

**– జేఏసీ నాయకుల పిలుపు**

**ఆదోనిటౌన్, డిసెంబరు 7, ప్రభాతవార్త;**



ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని జేఏసీ నాయకుల పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక కార్యాలయంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ జిల్లాల పున: వ్యవస్థీకరణలో భాగంగా ఆదోనిని జిల్లా చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. ఆదోని ప్రాంత అభివృద్ధి జిల్లా సాధనతోనే సాధ్యమన్నారు. ఆదోని ప్రాంతం జిల్లా అయితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, పేదలకు ఉచిత వైద్యం, ఉచిత వైద్యం తదితర సౌకర్యాలు అందుతాయన్నారు. జిల్లా సాధనకై ప్రతిఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లాను సాధించేంతవరకు పోరాడుతూనే ఉండాలన్నారు. వీ వాంట్ ఆదోని డిస్టిక్ అనే నినాదంతో కూటమి ప్రభుత్వాన్ని నినదించాలన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న సామాజిక తనిఖీ

**– ఏపీఓ రాజునాయక్**

**దేవనకొండ, డిసెంబరు 7, ప్రభాతవార ;**



దేవనకొండ మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ చేపడుతున్నట్లు ఏపీఓ రాజునాయక్ ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. మండలంలో ఉపాధి హామీ పథకం కింద 3509 పనులకు గానూ రూ.11,14,45,010 ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి గ్రామాల్లో సామాజిక తనిఖీ చేస్తున్నారని, గ్రామాల్లో సామాజిక తనిఖీ కార్యక్రమం పూర్తయిన తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ బహిరంగ ప్రజావేదిక నిర్వహిస్తామని తెలిపారు.

## రైలు కింద పడి కర్ణాటక వాసి మృతి..

**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన కోసిగి రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం ఉదయం రైలు కింద పడి తిమ్మప్ప(45) అనే కర్ణాటక వాసి మృతి చెందాడు. ఆదోని రైల్వే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు కర్ణాటకలోని రాయచూరు జిల్లా మాన్వీ తాలుకా అరోలి గ్రామానికి చెందిన తిమ్మప్ప గత కొద్ది సంవత్సరాల నుండి కడుపులో పుండ్లు కావడంతో నోటి నుండి రక్తం కారుతుండేదన్నారు.. అయితే రాయచూరులోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నప్పటికి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందినట్లు తెలిపారు.. దీంతో శనివారమే కోసిగి వచ్చి రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణంలో నిద్రించినట్లు ఆదివారం ఉదయం బీదర్ ఆదోని నుండి బీదర్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు..సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు హుటాహుటిన కోసిగి రైల్వే స్టేషన్ సమీపంలో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోనికి తరలించినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శివరామయ్య తెలిపారు..

## మాచాని రాజేంద్రప్రసాద్ ఇక లేరు

**ఎమ్మిగనూరు రూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు పట్టణంలో హెచ్ బి ఎస్ కాలనీ లో నివాసమున్న మాచాని సోమప్ప మనవడు మాచాని రాజేంద్రప్రసాద్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. ఆదివారం విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠప్ప,జిల్లా ఉపాధ్యక్షులు మురహర రెడ్డి, నాయకులతో కలిసి ఆయన పార్థ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మ శాంతించాలని ఆ దేవుని కోరుకుంటున్నానని తెలియజేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు కె రాజశేఖర్,జిల్లా చేనేత అధ్యక్షులు శివప్రసాద్,పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు .

## కేలో ఇండియా రాష్ట్ర స్థాయి ఉషూ పోటీలకు క్రీడా దుస్తులు పంపిణీ..

**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**



జిల్లా ఉషూ సంఘం అధ్యక్షులు బిజినేపల్లి సందీప్ ఈనెల 8 9 తేదీలలో రాజమండ్రిలో జరిగే సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ రాష్ట్రస్థాయి ఉషు పోటీలలో జిల్లా జట్టుకు ఈరోజు డి.ఎస్.ఏ అవుట్డోర్ స్టేడియంలో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఉషూ సంగం అధ్యక్షులు బిజినేపల్లి సందీప్ విచ్చేసి మాట్లాడుతూ కెలో ఇండియా రాష్ట్రస్థాయి ఉషూ పోటీలలో పాల్గొనే విద్యార్థినులకు అభినందిస్తూ చదువుతోపాటు ఉషూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని మరియు మన జిల్లాకు పతకాలు తీసుకొని రావాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు టీజీవీ టీజీబి ఉషూ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మంత్రి వర్యులు శ్రీ టీజీ భరత్ గారు కర్నూల్ నగరంలో స్పోర్ట్స్ డెవలప్ చేస్తున్నారు అనంతరం జిల్లా ఉషూ అధ్యక్షులు బిజినేపల్లి సందీప్ దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి.శ్రీనివాసులు మాట్లాడుతూ 70 మంది విద్యార్థులు 6 ఈవెంట్లలో పాల్గొంటున్నారని మరియు ఉపాధ్యక్షులు టి.కృష్ణ, జి.గీతాంజలి, మాస్టర్లు: క్రాంతి, శ్రీనివాస్, నాగేంద్ర పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో పోటాపోటీగా పాల్గొనీ ప్రతిభ చాటిన విద్యార్థులు

**ఆదోని, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**




రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండోర్ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు విద్యార్థులు పోటాపోటీగా పాల్గొని ప్రతిభ చాటారని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్ల, కార్యదర్శి మేఘనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శ్రీ మల్లికార్జున విద్యాలయ ఆవరణలో జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీల్లో రూబిక్ క్యూబ్, ఎలక్యూషన్, చెస్, డ్రాయింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ఎంఈఓ భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ క్విజ్ పోటీల్లో కిడ్డీస్ మొదటి బహుమతి, రెండో బహుమతి అమరావతి పాఠశాల, మూడో బహుమతి అక్షర శ్రీ, రూబిక్ క్యూబ్ లో మొదటి బహుమతి చిన్నయవిద్యాలయ వీక్షిత్, రెండో బహుమతి నేషనల్ స్కూల్ రిహాన్, మూడోవ బహుమతి సెయింట్ జోష్ గణేష్, చెస్ గర్ల్లో మొదటి బహుమతి చిన్మయ విద్యాలయ ప్రతిక్ష, రెండవ బహుమతి మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని రిజ్వాన, చెస్ సబ్ జూనియర్ అస్మిత కిడ్డీస్ రూట్, సమీరా మహమ్మద్ లీలాస్, సాయి వైష్ణవి బాయి లీలాస్, ఎలిక్యులేషన్ అక్షర శ్రీ వెంకట సాయి, స్టోన్ హిల్స్ మిథున, నేషనల్ హై స్కూల్ విద్యార్థిని యామిని, డ్రాయింగ్ లో అక్షర శ్రీ విద్యార్థిని అక్షయ, లీలా పాఠశాల విద్యార్థిని సోనాక్షి, కిషన్, వీరితోపాటు సీనియర్, జూనియర్ విభాగంలో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు రోటరీ క్లబ్ సర్టిఫికెట్లతోపాటు మెడల్స్ ను అందజేశారు. రోటరీ క్లబ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల బృందం పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. రోటరీ క్లబ్ యూత్ ఆఫీసర్ సాబిర్ అహ్మద్, ట్రెజరర్ షణ్ముఖ, సభ్యులు జీవన్ సింగ్, సునీల్ రెడ్డి, ప్రశాంత్ గాంధీ, భరత్ ష, శ్రీధర్ రెడ్డి, విట్ట మురళీధర్, రాచోటి సుబ్బయ్య, పద్మనాభయ్య శెట్టి, వికాస్ బండారి, సందీప్ రెడ్డి, హుస్సేన్ భాష, శివకుమార్, శేషయ్య, నితిన్, వినయ్ పాల్గొన్నారు.

## బాలసదన్‌లోని అనాథ పిల్లలకు స్వెటర్లు పంపిణి

**ఆళ్లగడ్డ, డిసెంబరు 7, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ పరిధిలోని చింతకుంట రోడ్డులోని బాలసదన్ అనాథ పిల్లలకు ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వెటర్లు పంపిణి చేశారు. కార్యక్రమానికి ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ ముఖ్య అతిథిగా హాజరయి పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలసదన్ అనాథ పిల్లల స్వెటర్లకు సహకరించిన శబరిష్ సత్యం, డాక్టర వరప్రసాద్, ధనలక్ష్మి సత్యం, టీఎంసి ఇన్నర్వీల్ సభ్యురాలు మాధవిలు ఎంతో మందికి మార్గదర్శులని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రసిడెంట్ పోలేపల్లి సత్యనారాయణ, సెక్రెటరీ బైసాని రవిప్రకాష్, ఇన్నర్వీల్ ప్రసిడెంట్ వై కవిత, సెక్రెటరీ బైసాని ఉమా మహేశ్వరీ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరిష్‌బాబు, సభ్యులు శబరిష్ సత్యం, మల్లేశ్వర్‌రెడ్డి, బాలిరెడ్డి, మాటీవీ ప్రసాద్, టిఎంసి వేణుగోపాల్, లాయర్ సుబ్బారెడ్డి, ఇన్నర్‌విల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సెస్సీ కార్యాచరణ ప్రణాళికకు తూట్లు..!

- పదో తరగతి పిల్లలకు ఆదివారం ఆటవిడుపేనా..
- మధ్యాహ్న భోజనంలో చిత్రన్నంతో చేతులు దులుపుకున్నారు..



**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :**
పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్సి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో అన్నిప్రభుత్వ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అమలు చేసారు.. ఈ కార్యాచరణ ప్రణాళికప్రకారం డిసెంబరు 6వ తేది నుండి వచ్చే సంవత్సరం మార్చి 15వ తేది వరకు వంద రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేకంగాతరగతులను నిర్వహించాల్సి ఉంది..ఇక సెలవు దినాల్లో అంటే ఆదివారం, రెండో శనివారం, పండుగల సమయంలలో కూడావీరికి ప్రత్యేక తరగతులను నిర్వహించి ఆ రోజుకు అమలు అయ్యే మధ్యాహ్న భోజనంలోని మెనూ ప్రకారమే భోజనం పెట్టాల్సి ఉంది.అయితే వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక మొదలైన రెండో రోజు ఆదివారం రావడంతో కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాలలోపిల్లలు బయటనే ఆడుకుంటూ కనిపించారు..ఆదివారంకు సంబంధించి జరగాల్సిన పాఠ్యాంశాలను ఎవరు ఏమిపట్టించుకోక పోవడంతో పదోతరగతి పిల్లలు బయటనే ఆడుకుంటున్నారు.. పది పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు పాఠశాల విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది.. పాఠశాలల్లో అదనపు తరగతుల నిర్వహణతో పాటు మరి కొన్ని నిర్దిష్ట మార్గదర్శకాలు జారీ చేసింది..కాగా 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రోజు ఒక సబ్జెక్టుపై 20 మార్కులకు పరీక్ష నిర్వహించాల్సి ఉంది.. అదే రోజుమూల్యాంకనం చేసి విద్యార్థులకు అందజేస్తారు.. తద్వారా విద్యార్థులు ఏ ఏ పాఠ్యాంశాలల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని,వాటిపై మరింత దృష్టి కేంద్రీకరించేలా చూస్తారు.. అయితే కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాలలో మాత్రం ఉదయం 10 గంటలైనాపదో తరగతి పిల్లలు బయటనే ఆడుకుంటున్నారు..
జిల్లాలో పదో తరగతి ర్యాంకులు పడిపోతుండడంతో ఈ సారి ఉత్తమ ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో జిల్లా విద్యాశాఖాధికారులుఈ కార్యాచరణ ప్రణాళికకు రూపకల్పన చేసారు.. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు వందరోజుల ప్రణాళిక రూపొందించారు.. దీనినిపక్కగా అమలు చేయాలని ఎంఈవోలు, డిప్యూటి ఈవోలకు ఆదేశాలు జారీ చేసారు.. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు ఈ పదునైన ప్రణాళిక ఉపయోగపడాలన్నా ఉద్ధేశ్యంతో పలు చోట్ల తూట్లు పడుతోందని తెలుస్తుంది.. ఈ నేపథ్యంలోకోసిగి బాలుర ఉన్నత పాఠశాలతో పాటు కందుకూరు, సాతనూరు, దొడ్డి బెళగల్, పల్లెపాడు జెడ్పి హైస్కూల్‌లలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికకు తూటు పడుతున్నట్లు తెలుస్తోంది..పాఠశాలకు సంబందించిన సబ్జెక్టు టీచర్లు దూరంగా ఉండడంతో వచ్చిపోయేందుకు ప్రయాస పడాల్సి ఉండడంతో ఆదివారం తరగతులను నిర్వహించలేక పోతున్నట్లు తెలుస్తోంది.. మధ్యాహ్న భోజనం చిత్రన్నంతో చేతులు దులుపుకు న్నారు.. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో మధ్యాహ్న భోజనం పెట్టాలనేనిబంధనతో పిల్లలు సరిగా రాకపోవడంతో చేసేది లేక భోజన నిర్వహకులు చిత్రన్నం చేసి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది..
సెలవు రోజు కూడా మెనూ ప్రకారమే అందించాల్సి భోజనం ఆయా పాఠశాలలో మెనూ పాటించక పోవడం విశేషం..

# క్రీడామైదానాలభివృద్దిపై.. యువత నుండి సూచనలు

**నంద్యాల, డిసెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల పట్టణ అభివృద్ధి, క్రీడాభివృద్ధి మౌలికవసతులతో కూడిన క్రీడామైదానాల అభివృద్ధి తదితర అంశాలపై యువత నుండి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పలు సూచనలు కోరారు. ఆదివారం నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లోని టీస్టాల్ వద్ద నంద్యాలకు చెందిన యువ డాక్టర్లు, వ్యాపారస్థులు ప్రైవేట్ ఉదో ్యగులతో కూడిన ఆర్‌కె యూత్ టీమ్ సభ్యుల ఆహ్వానం మేరకు ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ఆత్మీయంగా ముచ్చటిస్తు వారితో టీ సేవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లెందుకు యువతను భాగస్వామ్యం చేస్తు వారి సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని పనిచేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బ్రిదిష్, ప్రసాద్, అరవేటి రఘు, రమేష్‌బాబు, కిశోర్, అడిటర్ భరత్ రవికుమార్, మనోజ్, ఉపేంద్ర, సైకిల్‌పవన్, సురేంద్ర, జగన్, అఫ్సార్, అజర్, నూరుద్దిన్, టీడీపీ నాయకులు రంగ ప్రసాద్, మధుసాయి, బింగుమళ్ళ శ్యాం, గోవిందనాయుడు, కామిని మల్లిఖార్జున మహబూబ్ జైలాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు గ్రీవెన్సు.. ప్రజా పిర్యాదుల స్వీకరణ

**నంద్యాల, డిశంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల పట్టణంలోని కలెక్టరు కార్యాలయంల నేడు గ్రీవెన్సు ప్రజాపిర్యాదులను స్వీకరించడము జరుగు తోందని కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రీవెన్సు ఉదయం 9.30నుండి నిర్వహించ డము జరుగుతోందని చెప్పారు. అలాగే జిల్లాలోనిడివిజన్ నియోజక వర్గ,మండల కేంద్రాలో కూడా ఈ గ్రీవెన్సు కార్యక్రము నిర్వహించ డము జరుగుతుందని చెప్పారు. అందుకే అన్ని మండలాల్లో ఈకార్యక్రమము చేపటుతున్నందునే అక్కడే మ ఈసమస్యలను వినిపించి దరకాఖాస్తులు ఇవ్వాలని అవి వెంటరు జిల్లా కేంద్రము లోని నా చాంబరుకు వస్తాయని చెప్పారు. అక్కడ ఇస్తే ఇక్కడకు చేరవు, కలెక్టరు చూడరేమో అనే అనుమానము వీడి మీరు అక్కడి వారు అక్కడే వాటిని సమర్పించాలని చెప్పారు.జిల్లా ఏ మండల రెవెన్యు కార్యాలయం మీరు అర్జి ఇచ్చిన వెంటనే ఒక్క నిమిషములో మీరు చేసిన పిర్యాదును ఇక్కడ చేరుతుందని దానిని నేను క్షణంగా పరిశీలించడము జరుగుతుందని అమె స్పష్టము చేశారు.

## ఓంకార క్షేత్రంలో జడ్జి ప్రత్యేక పూజలు

**బండిఆత్మకూరు, డిసెంబరు 7, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీగంగ ఉమా సమేత ఓంకార క్షేత్రాన్ని నంద్యాల డివిజన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్ తంగమణి సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ఆలయ అధికారి నాగప్రసాద్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

## వైకాపా నుండి బిజెపిలో చేరిక..



**ఆలూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని పచ్చర్లపల్లి, కొత్తపేట, ముద్దనగేరి, నెరనికితాండా గ్రామాలకు చెందిన పలువురు వైయస్సార్సీపి చెందిన వారితో పాటు పలువరు బిజెపిలో చేరారు. ఆదివారం ఆలూరు లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గుమ్మనూరు కమలమ్మ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పుట్టిన రోజు సంధర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ నెల 12వ తేదీన వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ ఉన్నందున కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఆలూరు నియోజకవర్గం నుండి భారీ ఎత్తున వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలి రావాలని గుమ్మనూరు కమలమ్మ కోరారు. 2029లో కూటమి ఎవరిని నియమిస్తే వారి గెలుపుకు కృషిచేస్తామని తెలిపారు.

## దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, డిసెంబరు 7, ప్రభాతవార్త;**



రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజలు చేపట్టారు. అర్చకులు మల్లయ్యస్వామి, మహేష్‌స్వామి పూజలు నిర్వహించారు. చిన్నారులు కుంకుమ, బండారు అంటించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## రూ. 10 కోట్లకు ఐ.పి.

**- నోటీసులు అందుకున్న భాధితులు**
**నందికొట్కూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త:**
పట్టణంలో వ్యాపారం చేసుకుంటున్న ఓ వ్యక్తి దాదాపు రూ. 10 కోట్లకు పైగా ఐ.పి. చేసి నోటీసులు పంపడంతో వాటిని తీసుకున్న భాధితులు లభోదిభో మంటున్నారు. నందికొట్కూరు పట్టణంలో ఇటీవలే కొద్ది నెలల క్రితం ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారితో పాటు మరో నలుగురు ఐ.పి.పెట్టారు అది మరవక ముందే మరో వ్యక్తి అధికారికంగా రూ.10 కోట్లకు అనధికారికంగా దాదాపు రూ.20 కోట్లు ఉంటుందని తీవ్ర చర్చ జరుగుతున్నది. పట్టణంలో వడ్డీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వ్యాపారం చేసే వాళ్ళు అధికంగా వడ్డీలకు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలిసింది. వడ్డీ వ్యాపారస్తులు రూ. 5 నుండి రూ.10 ల వరకు వడ్డీలు ముక్కుపిండి వసూలు చేస్తుండడంతో వ్యాపారాలు సాగక అప్పుతీరే మార్గం లేక ఐ.పి.లకు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే చర్చించుకుంటున్నారు. వరుస ఐ.పి.లతో వడ్డీ వ్యాపారస్తుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. పట్టణంలో ఎక్కడ చూచిన ఐ.పి.లపై చర్చలు కొనసాగుతున్నాయి.

# అభివృద్ధికి నోచుకోని.. రైతు బజార్ రూ.70 లక్షలు వృధా

**- కనపడని పర్యవేక్షణాధికారి**
**పత్తికొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త:**




రైతులు పండించిన పంటలు నేరుగా రైతు బజార్లో విక్రయించుకునేందుకు, మధ్య దళారులు లేకుండా వ్యాపారాలు చేసుకోవడానికి, రైతుల సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పట్టణాలలో, నగరాలలో రైతు బజార్లను ఏర్పాటు చేసింది. పత్తికొండ పట్టణ నడిబోడ్డున రైతులు, వ్యాపారస్తుల కోసం రూ.70 లక్షల వ్యవయంతో రైతు బజారును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు ఏడు సంవత్సరాలు గడిచి పోయిన రైతులకు ఉపయోగ పడాల్సిన రైతు బజారు అభివృద్ధికి నోచుకోవడంలేదు. దీనికి ప్రధాన కారణం అధికారుల అలసత్వంమేనని స్తానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతులు రోడ్డు సైడ్‌కు తోపుడు బండ్లలో వ్యాపారాలు చేస్తున్నారు. కానీ రైతులు తమకోసం నిర్మించిన రైతు బజార్లో ఎందుకు వ్యాపారాలు చేయడంలేదని పలువురు అనుమాఆలు వ్యక్తం చేస్తున్నారు. రైతు బజారును ప్రభుత్వం రూ,.70లక్షల ఖర్చుతో రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన రైతు బజారు రైతులకు ఉపయోగం లేకుండా వృధాగా పడిపోయిందని ప్రజలు వాపోతున్నారు. రైతు బజారును పర్యవేక్షించడానికి సూపర్‌వైజర్, వాచ్మెన్ నియమించారు, పర్యవేక్షించాల్సిన అధికారి (సూపర్‌వైజర్) ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఏనాడే రైతు బజారు వైపు కన్నెత్తి కూడా చూడడంలేదని కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి లక్షలు పోసి ప్రభుత్వం నిర్మించిన రైతు బజారును అభివృద్ధి వైపు తీసుకెళ్ళేలా చర్యలు తీసుకొని రైతు బజారు అభివృద్ధి చేయాలని పలువురు కోరారు.

# ముత్యాలపాడులో.. ఘనంగా మీనీ క్రిసమస్ వేడుకలు





**నంద్యాల, డిశంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:**
డిశంబరు మాసము వచ్చిదంటే యేసు క్రీస్తు జన్మదిన వేడుకలు అరంభము అవుతాయి. డిశంబరు 2 నుండి డిశంబరు 31వరకు ప్రపంచ వ్యాప్తంగా క్రీస్తు జన్మదిన వేడుకలు అన్ని చోట్ల క్రైస్తవులు భక్తి శ్రర్ధలతో ప్రార్థనము నిత్యము చేస్తారు. ముఖ్యంగా నంద్యాల డయాసిస్‌లో బాగమైన ప్రకాశం జిల్లాలోని కల్సపాడులో డిశంబరు 2వ తేదిన అంగంగా వైభవము క్రీస్తు జన్మదిన వేడుకలు అరంభమై మొత్తం డయాసిస్‌లోని అన్ని జిల్లాలోనిగ్రామాల్లోప్రార్థనలు మొదలు అవుతాయి అందులో బాగంగా అదివారము ఉదయం నుండి అళ్లగడ్డ నియోజక వర్గంలోని ముత్యాలపాడు గ్రామంలో అత్యంత వైభవముగా క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముత్యాలపాడు గ్రామంలో హోలీ నేటివీటి చర్చకు నేటికి 133 సంవత్సరాలు పూర్తి చేసుకున్నసందర్భముగా అలయ వార్శికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయలసీమ ప్రాంతములో అత్యంత పురాతన మైన దేవాలయాల్లో ఒకటైన హోలీ నేటివిటీ చర్చ నేడు 133 సంవత్సరము పూర్తి చేసుకున్న సందర్బముగా ప్రత్యేకత సంతరించుకుంది. 1884లో చర్చి పునాది వేయబడి 1894లో చర్చి నిర్మాణము పూర్తి అయి నేటికి 133 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా అంగరంగ వైభవముగా వార్శికోత్సవ వేడుకలు భక్తిశ్రర్ధలతో నిర్వహించారు. హోలీ నేటివీటి చర్చకు ప్రత్యేక గుర్తింపు ఉంది ఎంతో మంది విదేశీ మిషనరీలు ఇక్కడి ప్రాంత ప్రజలకు విద్యా వైద్యసేవలు అందించి ప్రజలకు సేవ చేసిన గణచరిత్ర ఉంది. వంద సంత్సరాలుపూర్తియినా నేటికి చెక్కుచెదరని చర్చకట్టడాలు అలయంలోని వస్తువులు అలాగే ప్రజలకు విద్యా వైద్యము అందని ప్రాంతం కావడముతో 1884లో రేవ రెండ్ షేఫర్డ్ దొర స్థలం కొని హోలీ నేటివీటి స్కూలును నిర్మించి వేలమందికి ఉచితముగా విద్యను అందించారు. ఈ అలయానికి అనుసందానముగా ఉన్నత పాఠశాల బోర్డింగ్ హోం(హాస్టల్)తో పాటు అనేక సంస్థలను నిర్వహిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన సేవలను అందించారు.

# అడవిబిడ్డ.. మీ సమస్య పట్టేదేవరికి

**- భూములిచ్చారు..పట్టాలిచ్చేది ఏవరు**
**- పట్టాలు లేక అయోమయ స్థితిలో చెంచులు**
**బండిఆత్మకూరు, డిసెంబరు 7, ప్రభాతవార్తః**



జనవాసాలకు దూరంగా నల్లమల అటవీ ప్రాంత సమీపంలో చెంచులు నివసిస్తుంటారు. ఈక్రమంలో బండిఆత్మకూరు మండలంలో నాయిని చెరువు, నెమళ్ళకుంట, నారపురెడ్డి కుంట చెంచుగూడెంలు ఉన్నాయి. ఈమూడు గూడెంలలో దాదాపు 150 కుటుంబాలు జీవనం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం చెంచుల అభివృద్ధి కోసం అప్పటి ప్రభుత్వాలు అటవీ హక్కుచట్టం ప్రకారం కొంత భూమిని కేటాయించి వారికి ఆర్వో ఎఫ్‌ఆర్ పట్టాలు ఇచ్చి జీవనోపాధి కల్పించాయి. వారి కోసం ప్రత్యేకంగా ఐటిడిఏ శాఖ కూడ పనిచేస్తుంది. అయితే బండిఆత్మకూరు మండల పరిధిలోని నాయిని చెరువు చెంచుగూడెంలో 30 నుంచి 40 కుటుంబాలు జీవనం చేస్తున్నాయి. వారికి కూడ వ్యవసాయ నిమిత్తం దాదాపు కొన్ని సంవతరాల క్రితం ఒక్కొక్కరికి ఎకరన్నర చొప్పున 15 మంది గిరిజనులకు భూములిచ్చారు.అయితే ఆ సమయంలో వారికి ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇవ్వడం అధికారులు మరిచారు. చదువు సంధ్య లేకపోవడంతో ఏవరి అడగాలో తెలియక అనాటి నుండి ప్రభుత్వాలు ఇచ్చిన భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ చెంచులు జీవిస్తున్నారు. అయితే ప్రస్తుతం రిజర్వు ఫారెస్టు కావడంతో అటవీ హక్కు చట్టం ప్రకారం అటవీశాఖ అధికారులు అడవుల్లోకి ఏవరిని వెళ్లనివ్వడం లేదు. నాయినిచెరువు గిరిజనులకు కూడ అడవిలో భూములను కేటాయించడం వల్ల ప్రస్తుతం అటవీశాఖ అధికారులు గిరిజనులను పొలాల్లోకి వెళ్ళకుండా అడ్డుకుంటున్నారు. దీంతో ఆ గిరిజనులు ఏమిచేయాలో దిక్కుతెలియక అయోమయ స్థితిలో పడ్డారు. వారి మౌలిక వసతులపై, వారి సమస్యలపై శ్రద్ద చూపాల్సిన ఐటి అధికారుల నిర్లక్ష్యం వల్ల నేడు గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారు. పొలాల పట్టాల కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియక మా సమస్యలను పట్టించుకునే నాధుడు లేడా అని వారు నమ్ముకున్న అడవితల్లిని ప్రార్థిస్తున్నారు. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ గిరిజనుల సమస్యలపై అశ్రద్ధ చూపుతున్న ఐటిడిఏ అధికారులపై చర్యలు తీసుకోవాలని మా పొలాలకు పట్టాలు ఇప్పించేలా కృషిచేయాలని అడవి బిడ్డలు కలెక్టర్‌కు విన్నవించుకుంటున్నారు. మరి వీరి సమస్యను ఏవరు పరిష్కరిస్తారో వారి జీవనాధారమైన పొలాలకు పట్టాలు ఏవరు ఇప్పిస్తారో వేచిచుద్దాం.

## వాక్ విత్.. పీపుల్..!

**: సిల్వర్ జూబ్లీ మైదానంలో.. కాటసాని**
**కర్నూలు అర్బన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త:**
కర్నూలు బి.క్యాంప్ సిల్వర్ జూబ్లీ మైదానం నందు "వాక్ విత్ పీపుల్" కార్యక్రమం నిర్వహించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డివాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో యువకులతో కలిసి క్రికెట్, టెన్నిస్, వాలీబాల్ ఆడిన కాటసాని ప్రజా సేవలో నిబద్ధత పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ, ప్రజలతో మరింత అనుబంధం పెంపొందిస్తూ, వారి అబిష్టాలు ఆశయాలు తెలుసుకొని మరింత సేవ చేయడానికి వీలవుతుందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, నాయకులు, యువకులు ప్రజలు తదితరులు ఉన్నారు. అనంతరం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం నందు రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి అర్థం అయ్యేలా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేసి మద్దతు తెలుపవలసిందిగా కోరారు.



## మిట్టకందాలలో పోలీసుల కార్డెన్‌సెర్చ్

**-14 మద్యం క్వాటర్ బాటిళ్లు, 9 మోటార్ సైకిళ్లు స్వాధీనం**



**పాములపాడు, డిసెంబరు 7, ప్రభాతవార్తః**
పాములపాడు మండలం మిట్టకందాల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనుమానిత ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. ఎలాంటి ధృవపత్రాలు లేని 9 మోటార్ సైకిళ్ళను సీజ్ చేశారు. కాశీం సాహేబ్ వద్ద నుండి 14 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేశారు. అనంతరం గ్రామప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. అల్లర్లకు పాల్పడకూడదని వాహనదారులు తప్పనిసరిగా లైసెన్ కలిగి ఉండాలని, రహదారి సూత్రాలు పాటించాలని, చిన్న చిన్న విషయాలకు గొడవలు పడరాదని సూచనలు చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఉపాధి హామీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు



**కర్నూలు డిసెంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘాల ప్రతినిధులు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మంగళగిరిలోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు తమ ప్రధాన సమస్యలు అయిన ఉద్యోగ భద్రత, వేతన పెంపుతో పాటు పలు సేవా సంబంధిత అంశాలపై ముఖ్యమంత్రికి వివరించారు. సమస్యలపై సమగ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి, అన్నీ పరిశీలించి త్వరితగతిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డితో పాటు జూనియర్ ఇంజనీర్స్ అసోసియేషన్, టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్, కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎస్. రెడ్డప్ప, యు. తిరుమలేష్, పి. చలపతి, ఎం. ఈశ్వరరావు, కే. అరుణ, టి. రవి, ఎం. చిన్న నాగన్న, జి .రామాంజనేయులు, కిషోర్, రామకృష్ణ, సతీష్, చిన్న వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**కర్నూలు విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్తః**
ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు. పరీక్షలు 10-12-2025 నుండి 21-12-2025 వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఉదయం సెషన్స్ 9.30 గంటల నుండి 12 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును పరీక్షలకు హాజరయ్యేవారు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. కర్నూలు జిల్లాలో 5 సెంటర్లను ఎంపిక చేయగా ఇందులో ఆదోని, ఎమ్మిగనూరు నందు ఒక్కొక్క సెంటర్ చొప్పున, మిగిలిన మూడు కర్నూలు పట్టణం నందు కలవు. అలాగే హైదరాబాద్ నందు మొత్తం 5 సెంటర్‌లు ఎంపిక చేయడం జరిగింది. మొత్తం 10 సెంటర్ల నందు 39,485 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. సందేహాలుంటే జిల్లా విద్యాశాఖాధికారి కర్నూలు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ హెల్ప్‌డెస్క్ఉ ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు కాల్‌చేసి సమాధానాలు తెలుసుకోవచ్చు. హెల్ప్‌డెస్క్‌సెల్ నం.8121821266, 9032397231, 9603683182 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఛోరీ కేసులో ముద్దాయిలు అరెస్టు

**వెలుగోడు,డిసెంబరు 7,ప్రభాతవార్త:**
ఈ నెల 2వ తేదీన మండల పరిధిలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన నాగమణి అనే మహిళ వెలుగోడులో బ్యాంక్ లోను కోసం వచ్చి బ్యాంక్‌లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆమె బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణమును దొంగలించుకొని పోయారు. భాధితురాలు వెలుగోడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. సదరు కేసు దర్యాప్తులో భాగంఆ జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు, డిఎస్పీ ఆదేశాల మేరకు దర్యాప్తును వేగవంతం చేశారు. ఆదివారం రాబడిన సమాచారంతో ఎన్ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాల దగ్గర నేరానికి పాల్పడిన అన్నారెడ్డి లక్ష్మి,ఉరఫ్ ఈశ్వరి(చెల్లారెడ్డి పాలెం),మోటరిబ్బ (స్టూవర్ట్ పురం), మోట ప్రతాప్(స్టూవర్ట్ పురం), ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద దొంగలించబడిన బంగారు ఆభరణాన్ని స్వాధీన చేసుకొని అలాగే నేరానికి ఉపయోగించిన (ఏపి.39.టిసి.7374) ఆటోను పంచాయితీ దారుల సమక్షంలో స్వాధీనం చేసుకొని ముద్దాయిలను కోర్టు నందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.

## డి పాల్ హైస్కూల్లో ఎన్ ఎం ఎం ఎస్. పరీక్ష విజయవంతం

**: ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**
**: 192 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు**
**ఆత్మకూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త**
చదువుతో పోటీ పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు నేషనల్ మెరిట్ మిల్స్ స్కాలర్షిప్ పరీక్షలు ఆదివారం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు, పరీక్ష కేంద్రాలకు హాజరయ్యి విజయవంతంగా ముగించుకున్నారు మండల పరిధిలోని కరివేనా గ్రామంలో డి పాల్ హైస్కూల్లో బైర్లూటి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ ఆదేశాలతో ఉచిత వైద్య శిబిర్యాన్ని ఆరోగ్య కార్యకర్త పద్మావతి ఆశా వర్కర్ దానమ్మ మహిళా పోలీసులు రాజేశ్వరి లక్ష్మీ పార్వతి పరీక్ష కేంద్రాలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య జాగ్రత్తలపై 192 మందికి ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు ఈ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు స్కాలర్షిప్ వస్తుందని విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు చెప్పడంతో ఫోట పోటీగా చదువుకొని స్కాలర్షిప్ కోసం విజయం సాధించడం కోసం పరీక్ష కేంద్రాల వద్ద భారీ ఎత్తున హాజరయ్యారు

